# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**తాటికోల్ జెడ్ పి హెచ్ ఎస్ లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాటి కోల్ సర్పంచ్ విజయ్**

దేవరకొండ నీలగిరి వార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం తరగతి గది నుండి విద్యార్థులకు బోధనతో పాటు అవగాహన కల్పించాలని తాటి కోల్ సర్పంచ్ విజయ్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు “పరిసరాల పరిశుభ్రత – మనందరి బాధ్యత” అనే అంశంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా పరిశుభ్రమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి, అందమైన వాతావరణానికి పునాది అని విద్యార్థులకు వివరించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త, పారిశుద్ధ్య చెత్తలను విడివిడిగా సేకరించి సరైన విధంగా నిర్వహించాలని సూచించారు.అలాగే ఇళ్లు, పాఠశాలలు, వీధులు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి మొక్కలు నాటాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని తెలియజేశారు.పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించడంతో పాటు ఆరోగ్యకరమైన గ్రామం, సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బక్కయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.27,03,132 విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై వివాహ సమయంలో పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు.కల్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించడం వల్ల కుటుంబాలకు ఎంతో ఊరట లభిస్తోందన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సహాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మూల సూత్రమని ఎమ్మెల్యే అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, జరుపుల శంకర్, సంబంధిత శాఖ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు




# వారాంతపు సంత ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఏఎంసి చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్.

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:

**మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేస్తా : సర్పంచ్ దున్నా శ్రీనివాస్ .**

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను మండల వ్యాప్తంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్,పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మండలంలోని పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు వారాంతపు సంత ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను, మండలానికి ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సర్పంచ్ దున్నా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తాజా కూరగాయలను సరసమైన ధరలకు అందించాలని వ్యాపారస్తులను కోరారు. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకే గ్రామంలో సొంతం ఏర్పాటు చేశామని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో, గ్రామ ప్రజలందరికీ సహకారంతో పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డు సభ్యులు లింగయ్య మనిషా, విజయ నాగరాజ్, రామకృష్ణ, సరస్వతి రాము, సతీష్ కుమార్, శైలజ సతీష్, మహేందర్ ప్రసాద్ మాదవి గోపినాద్, మాజీ సర్పంచులు, నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, సత్యనారాయణ, సుధాకర్, మాజీ ఎంపిటిసి పందిరి వెంకటరెడ్డి,గ్రామ పెద్దలు,రైతులు, ప్రజలు పాల్గొన్నారు..



# డ్రగ్స్ సమాచారం. రూ.లక్ష బహుమతి!

**నిందితులను పట్టించేందుకు సహకరించిన వారికి నగదు రివార్డు**

**యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడమే లక్ష్యం**

చండూరు: నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 4,

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం అందించి నిందితులను పట్టించేందుకు పోలీసులకు సహకరించిన వారికి రూ.లక్ష నగదు బహుమతి అందించనున్నట్లు ప్రకటించింది. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి, వారి భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.చండూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో చండూరు వాలంటరీ టీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై ప్రభావం, చదువుకు కలిగే నష్టం, భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలను వివరించారు.

**డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**

ఎస్సై శివకుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.

**ప్రజల భాగస్వామ్యమే కీలకం**

డ్రగ్స్ నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ప్రకటించిన రూ.లక్ష బహుమతి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, చండూరు వాలంటరీ టీం ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
?






# గోగువారి గూడెం లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**పాల్గొన్న సూపర్వైజర్ వాణి**

నీలగిరి వార్త / ఆగస్టు 4 / నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ పి. వేణుగోపాలరావు ఆదేశాల మేరకు 01/08/2026 నుండి 07/08/2026 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా చిల్లాపురం సెక్టర్ పరిధిలో గల గోగు వారి గూడెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి వివరించడం జరిగింది . బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు వచ్చే ముర్రిపాలలో కొలెస్ట్రాల్ అనే పదార్థం ఉంటుంది కాబట్టి ఇవి శిశువుకు మొదటి టీకా లాగా పనిచేస్తాయని ఈ పాలు తప్పకుండా పిల్లలకు తాపించాలని అలాగే పుట్టినరోజు నుండి ఆరు నెలల వరకు పిల్లలకు ఎటువంటి ఇతరత్న ద్రవాలు పట్టించకుండా కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్ వాణి అంగన్వాడీ టీచర్స్ ఝాన్సీ రాణి, మళ్ళీశ్వరి అంగన్వాడీ హెల్పర్ నారాయణమ్మ, రమణ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పెద్దలు పాల్గొన్నారు



# పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

దేవరకొండ నీలగిరి వార్త

పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించాలని దేవరకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం విజయలక్ష్మి అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సంజయ్ కాలనీ 9వ అంగన్వాడి కేంద్రం మరియు శివాజీ నగర్ దేవరకొండ 11వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి అని అలాగే తల్లికి బిడ్డకు స్కిన్ టు స్కిన్ అటాచ్మెంట్ అనేది కల్పించాలి అని, ముర్రుపాల వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి మరియు జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ,తేనే గ్లూకోజ్ వాటర్ లాంటివి పోయకూడదు, బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లాంటి రోగాలు రాకుండా కాపాడుతుంది తల్లికి బిడ్డకు అనుబంధం కూడా ఏర్పడుతుంది కాబట్టి కుటుంబ సభ్యులు అందరూ కూడా తల్లి బిడ్డకు పాలిచ్చేటప్పుడు ప్రశాంతంగా కూర్చొని ఇచ్చే అవకాశాన్ని కల్పించాలి అని తెలియజేశారు, అలాగే టీచర్స్ అందరు కూడా ఎవరైతే 9 వ నెల నుండి ప్రసవానికి రెడీగా ఉన్నారో వారి యొక్క గృహాన్ని సందర్శించి అవగాహన కల్పించాలి అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ఎస్.కె నవీద్ , ఏఎన్ఎం శాకేర ఇర్ఫాద్ అంగన్వాడీ టీచర్ టీ పద్మావతి, ఏం పద్మ, ఆయాలు ఆసియా,అంజమ్మ, ఏఎన్ఎం అరుణ అరుణ ,ఆశా వర్కర్ సుమలత తల్లులు అందరూ పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం అభినందన సభ కర్నాటి గార్డెన్స్ వనస్థలిపురం హైదరాబాదులో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చేరిపల్లి బాలరాజు ఉపాధ్యక్షులు చిలువేరు స్వామి నందీశ్వర్, ప్రధాన కార్యదర్శి పున్న గోవర్ధన్, కోశాధికారి వనం శ్రీనివాసులు ల ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహకార చట్టం అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్, రిటైర్డ్ ఆర్డీవో ఎం. వెంకటేశం హాజరై మాట్లాడుతూ నూతన చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు చేనేత సహకార సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రభుత్వం చేనేత సంఘాల సంఘాలకు వితోదీకంగా నిధులు అందించాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ చేనేత సహకార సంఘం సభ్యులు పగిడిమర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**


తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం అభినందన సభ కర్నాటి గార్డెన్స్ వనస్థలిపురం హైదరాబాదులో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చేరిపల్లి బాలరాజు ఉపాధ్యక్షులు చిలువేరు స్వామి నందీశ్వర్, ప్రధాన కార్యదర్శి పున్న గోవర్ధన్, కోశాధికారి వనం శ్రీనివాసులు ల ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహకార చట్టం అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్, రిటైర్డ్ ఆర్డీవో ఎం. వెంకటేశం హాజరై మాట్లాడుతూ నూతన చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు చేనేత సహకార సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రభుత్వం చేనేత సంఘాల సంఘాలకు వితోదీకంగా నిధులు అందించాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ చేనేత సహకార సంఘం సభ్యులు పగిడిమర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కామారెడ్డిలో వరదనీటిలో చిక్కుకున్న పెళ్లి బస్సు

### 45 మంది ప్రయాణికులను కాపాడిన పోలీసులు, ఫైర్ సిబ్బంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



గొల్లపల్లి నుంచి రంగంపేట్ వెళ్తున్న ఓ ప్రైవేట్ పెళ్లి బస్సు కామారెడ్డి జిల్లా రామారెడ్డి రోడ్డులో వరదనీటిలో చిక్కుకుంది. బస్సులో ఉన్న 45 మంది ప్రయాణికులను పోలీసులు, ఫైర్ సిబ్బంది సురక్షితంగా బయటకు తరలించారు.గొల్లపల్లి నుంచి రంగంపేట్ వెళ్తున్న ఓ ప్రైవేట్ పెళ్లి బస్సు రామారెడ్డి రోడ్డులోని అంజల్ రెడ్డి ఆసుపత్రి సమీపంలో రోడ్డుపై పారుతున్న వరదనీటిలో చిక్కుకుంది. వరదనీటిలోకి బస్సు వెళ్లడంతో సైలెన్సర్లో నీరు చేరి ఇంజిన్ ఆగిపోవడంతో బస్సు మధ్య రోడ్డులోనే నిలిచిపోయింది.షయం తెలుసుకున్న పట్టణ సీఐ నరహరి వెంటనే సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బందిని కూడా అప్రమత్తం చేసి రోప్ సహాయంతో బస్సులో ఉన్న ప్రయాణికులను ఒక్కొక్కరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.బస్సులో ఉన్న మొత్తం 45 మంది ప్రయాణికులను ఎలాంటి ప్రమాదం జరగకుండా క్షేమంగా బయటకు తరలించారు. అనంతరం వారికి ప్రత్యామ్నాయ బస్సు ఏర్పాటు చేసి రంగంపేట్ వైపు పంపించారు.ఈ సందర్భంగా భారీ వర్షాల సమయంలో వరదనీరు పారుతున్న రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వాహనాలను దింపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ సీఐ నరహరి సూచించారు.



## వినతిపత్రం అందజేసిన గిర్నాటి జనార్ధన్.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల చెల్లింపులో జాయింట్ చెక్ పవర్ విధానాన్ని అమలు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్ కు వినతిపత్రం సమర్పించారు మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్. ఈ సందర్భంగా ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్, ఉప సర్పంచ్ లకు జాయింట్ చెక్ పవర్ అధికారాన్ని కల్పించిందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల బిల్లులను ఉప సర్పంచ్ లకు సంబంధం లేకుండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సంతకాలతోనే డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలు, మండలాల్లో మాత్రం నిబంధనల ప్రకారం సర్పంచ్, ఉప సర్పంచ్ ల జాయింట్ చెక్ పవర్ ద్వారానే నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. అదే విధానాన్ని మందమర్రి మండలంలో కూడా అమలు చేసి గ్రామ పంచాయతీ నిధులను సర్పంచ్ ఉప సర్పంచ్‌ల సంయుక్త సంతకాల ద్వారానే విడుదల చేయాలని ఎం.పీ.డీ.వోను కోరినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులు, చట్ట నిబంధనలకు అనుగుణంగా జాయింట్ చెక్ పవర్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, ఉపసర్పంచ్‌ల హక్కులను పరిరక్షించాలని గిర్నాటి జనార్ధన్ డిమాండ్ చేశారు.



# భూముల రీ-సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ బడుగుచంద్రశేఖర్**

**బట్లపల్లిలో రీ-సర్వే పనుల పరిశీలన.. సాటిలైట్ రోవర్‌తో కచ్చితమైన కొలతలు**

**మర్రిగూడ, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 4:**

భూముల రీ-సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. మర్రిగూడ మండలం బట్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యాధునిక సాటిలైట్ రోవర్ టెక్నాలజీ ద్వారా గ్రామంలోని ప్రతి రైతు భూమిని కచ్చితతంతో, పారదర్శకంగా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూభాగానికి ప్రత్యేకమైన ఎల్‌పీఎన్ (ల్యాండ్ పార్సెల్ నంబర్) కేటాయిస్తామని చెప్పారు. భూముల విస్తీర్ణం, సరిహద్దులు తదితర వివరాలను పక్కాగా నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణలో దాదాపు 90 ఏళ్ల తర్వాత భారీ స్థాయిలో భూముల రీ-సర్వే చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియతో భూముల వివరాల్లో మరింత స్పష్టత వస్తుందని, భవిష్యత్‌లో సరిహద్దులు, భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను తగ్గించేందుకు దోహదపడుతుందని అన్నారు. రైతులంతా రీ-సర్వే ప్రక్రియను ఒక పండుగలా భావించి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్, ఇతర చట్టబద్ధమైన పత్రాలు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకుని సర్వే బృందానికి సహకరించాలని సూచించారు. ప్రతి రైతు స్వయంగా సర్వే సమయంలో పాల్గొంటే భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా 86, 87సర్వే నంబర్ల పరిధిలోని రైతుల పట్టా భూములకు సంబంధించిన సమస్యలను స్వయంగా కలెక్టరే పరిశీలించి, అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ల్యాండ్ సర్వే ఏడి దేవరాజ్, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీవో జిసి మున్నయ్య, మండల సర్వేయర్ స్వప్న, ఉప సర్పంచ్ వెంకటేష్, సంబంధిత అధికారులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.
?



# మునుగోడు సర్కారు దవాఖానాలకు మహర్దశ!

**ఆస్పత్రుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**

**వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి ఆదేశం**

**చౌటుప్పల్‌లో ట్రామా కేర్.. సెప్టెంబర్‌లో 100 పడకల ఆస్పత్రి ప్రారంభం**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 4:**

మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నెలకొన్న సమస్యలు, అవసరమైన మౌలిక వసతులు, వైద్య సిబ్బంది కొరత, ఆధునిక వైద్య పరికరాల అవసరాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం సచివాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే.. నియోజకవర్గంలోని సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందాలంటే ఆస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.మునుగోడు, నాంపల్లి పీహెచ్‌సీలను ఆధునీకరించి 30 పడకల ఆస్పత్రులుగా అభివృద్ధి చేయాలని, మర్రిగూడ సీహెచ్‌సీని 30 నుంచి 50 పడకలకు పెంచాలని ఎమ్మెల్యే కోరారు. మర్రిగూడలో పోస్టుమార్టం ఎగ్జామినేషన్ రూమ్, గట్టుప్పల్ పీహెచ్‌సీకి అవసరమైన సిబ్బంది, వైద్య పరికరాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చండూరు రెవెన్యూ కేంద్రంలో 100 పడకల ఏరియా ఆస్పత్రి మంజూరు చేసి నిర్మించాలని కోరారు.ఎన్‌హెచ్--65పై తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో గోల్డెన్ అవర్‌లో అత్యవసర వైద్యం అందక బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చౌటుప్పల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడంతోపాటు 100 పడకల ఏరియా ఆస్పత్రిని పూర్తిస్థాయిలో ఆధునీకరించాలని కోరారు. చౌటుప్పల్‌లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ ఏర్పాటుపైనా చర్చించారు.మంత్రి సానుకూల స్పందనఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వివరించిన సమస్యలపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది, వైద్య పరికరాలు, నిధులపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక అందించాలని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.?చౌటుప్పల్ ఏరియా ఆస్పత్రి నిర్మాణ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి సెప్టెంబర్‌లో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. చౌటుప్పల్‌లో ట్రామా కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.



# భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన కామారెడ్డి జిల్లా ఎస్పీ

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్**

**ప్రజల ప్రాణ రక్షణే ప్రథమ ప్రాధాన్యత వాగులు, కల్వర్టుల వద్దకు వెళ్లొద్దని విజ్ఞప్తి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మంగళవారం క్షేత్రస్థాయిలో నేరుగా పరిశీలించారు. కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్దకు వెళ్లి నీటి ప్రవాహం, నీటి మట్టాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు, పర్యాటకులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు, వాగులు, కల్వర్టులు, వరద ప్రవాహ ప్రాంతాల వద్దకు వెళ్లరాదని, సెల్ఫీలు మరియు వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని తీవ్రంగా హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాలు, రద్దీ కూడళ్ల వద్ద అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉంటూ నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం గురు రాఘవేంద్ర కాలనీ బ్రిడ్జి ప్రాంతాన్ని ఎస్పీ పరిశీలించారు. నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి కామారెడ్డిలోని సుభాష్ రోడ్ చౌరస్తా వద్ద వరద నీటిలో చిక్కుకున్న పెళ్లి బస్సులోని 45 మంది ప్రయాణికులను పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సమన్వయంతో సురక్షితంగా బయటకు తరలించారు. అనంతరం ప్రత్యామ్నాయ బస్సును ఏర్పాటు చేసి వారి ప్రయాణాన్ని యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, 45 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది అంకితభావాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు. భారీ వర్షాలు కొనసాగుతున్నందున ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను గానీ లేదా డయల్-100 అత్యవసర సేవలను గానీ సంప్రదించాలని కోరారు.జిల్లా ఎస్పీ వెంట కామారెడ్డి డీఎస్పీ మధుసూధన్, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, కామారెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.









# మాతృ వియోగంతో బాధలో ఉన్న జర్నలిస్టును పరామర్శించిన.

**పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మాతృవియోగంలో ఉన్న జర్నలిస్టు బత్తుల సత్యంను, బత్తుల శ్రీధర్ ను వారికుటుంబ సభ్యులను పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు పద్మశాలి ఉద్యోగస్తులు పరామర్శించారు. ఇటీవల సత్యం శ్రీధర్ మాతృమూర్తి బత్తుల ప్రమీల మృతి చెందారు. సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు , గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయఅధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి శివనగర్ లోని వారి స్వగృహానికి చేరుకొని సత్యం శ్రీధర్, బత్తుల వెంకటయ్యను కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారికి భగవంతుడు మనోధైర్యాన్ని మనో నిబ్బరాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నామని తెలిపారు. పరామర్శించిన వారిలో దేవులపల్లి సాయిరాజ్ ,పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి,కోడూరు రమేశ్ ,జిల్లా ప్రచార కార్యదర్శి, జిల్లా ఎజిపి మట్టెవాడ విజయ్ కుమార్, పరకాల ఏజిపి మేరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" పోస్టర్‌ను ఆవిష్కరించిన.

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్టు–2026 స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత,ఐపీఎస్ మంగళవారం నాడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఆగస్టు నెల పొడవునా సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలు, ముఖ్యంగా స్టాక్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు వంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.' 'సురక్ష కా తిరంగా" ప్రచార సందేశమైన "ఆగు -- ఆలోచించు, నిజం నిర్ధారించు, సైబర్ భద్రత పెంచు" అనే మూడు అంశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సీపీ పిలుపునిచ్చారు.జాతీయ సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా 05.08.2026 నుంచి వరంగల్ కమిషనరేట్ వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు సాధారణ ప్రజల భాగస్వామ్యంతో నెల పొడవునా సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ అవగాహన కలిగిన, సైబర్ సురక్షితమైన, సైబర్ స్వతంత్ర తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏసీపీ వెంకటరమణ, ఇన్స్ స్పెక్టర్ అశోక్, ఎస్. ఐ చరణ్ పాల్గొన్నారు.





# ఎన్‌హెచ్-163పై అసంపూర్తి సర్వీస్ రోడ్లను వెంటనే పూర్తి చేయాలి.

## చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన.

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

యాదాద్రి--వరంగల్ మధ్య జాతీయ రహదారి-163పై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. మంగళవారం న్యూఢిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యను వివరించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ హైదరాబాద్--భూపాలపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163)లోని యాదాద్రి--వరంగల్ నాలుగు లేన్ల విస్తరణ పనుల సమయంలో నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘన్‌పూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు నిర్మించినప్పటికీ, వాటి మధ్య పలు ప్రాంతాల్లో అనుసంధాన లింకులు మిగిలిపోయాయని తెలిపారు.జనగాం సమీపంలోని. 87/200 కి.మీ నుంచి నిడిగొండ వరకు, నిడిగొండ నుంచి రఘునాథపల్లి వరకు, రఘునాథపల్లి నుంచి చాగల్ వరకు, చాగల్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వరకు, స్టేషన్ ఘన్‌పూర్ నుంచి చిన్నపెండ్యాల వరకు, చిన్నపెండ్యాల నుంచి కరుణాపురం వరకు ఉన్న సర్వీస్ రోడ్లలో లింకులు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు.ఈ కారణంగా స్థానిక వాహనాలు ప్రధాన జాతీయ రహదారిపైకి రావాల్సి వస్తోందని, దీంతో ట్రాఫిక్ రద్దీ పెరగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. నాలుగు లేన్ల విస్తరణ సమయంలోనే సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తయినందున, మిగిలిన లింకులను నిర్మించడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.ప్రజల భద్రత, స్థానిక రవాణా సౌలభ్యం, గ్రామాల మధ్య మెరుగైన అనుసంధానం కోసం అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.



DR. KADIYAM KAVYA
MBBS, MD
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
WARANGAL IC-399

MEMBER:
- Standing Committee on Health and Family Welfare
- Consultative Committee on Skill Development & Entrepreneurship
- National Assisted Reproductive Technology and Surrogacy Board
- Committee on Empowerment of Women

403-Narmada, MP Flats
Dr. B. D. Marg Area, New Delhi-110 001.
Constituency Address:
H. No. 2-7-1041/3, Road No. 2
Kanakadurga Colony, Waddepally
Hanamkonda- 506 370
Hanamkonda District, Telangana.
E-mail: drkadiyamkavyampwgl@gmail.com
Mobile : 9885856065, 9499100399

Lr.MP(WGL)TELANGANA/101/2025 Date:04.08.2025

Respected Sir,

**Sub:-** Telangana State – National Highways – Request for Completion of Missing Service Road Links on Yadadri–Warangal Section of NH-163 (Hyderabad-Bhupalapatnam Road) – Reg.

**Ref:-** My earlier representation no. 25/2025 Dt: 03.04.2025.

-oOo-

Adverting to the subject & reference cited, I respectfully submit for your kind consideration that NH-163 (Hyderabad-Bhupalapatnam road) was widened to 4 lane by NHAI from Yadari-Warangal section and at present the stretch is under maintenance.

During the four-laning project, service roads were provided within the village limits at **Nidigonda** (from Km 92/400 to 93/000), **Raghunathpally** (from Km 96/400 to 97/800), **Chagal** (from Km 109/500 to 110/900), **Ghanpur Station** (from Km 112/500 to 114/700), **Chinnapendyal** (from Km 118/000 to 118/600), and **Karunapuram** (from Km 121/800 to 122/700).

However, connectivity to these six villages remains incomplete due to missing service road links in the stretches between Km 87/200 at Jangaon and Km 92/400, from Km 93/000 to Km 96/400, from Km 97/800 to Km 109/500, from Km 110/900 to Km 112/500, from Km 114/700 to Km 118/000, and from Km 118/600 to Km 121/800.

I kindly request that these missing links be constructed to ensure uninterrupted local access. This will prevent local traffic from entering the main highway, thus reducing congestion and significantly minimizing the risk of accidents. It is important to note that the required land for these service roads was already acquired during the four-laning phase.

In light of the above, I humbly request you to kindly consider this proposal and issue necessary instructions to the concerned authorities to expedite the construction of the missing service roads, which will greatly improve road safety and local connectivity in the region.

With kind regards,

Yours faithfully,
(Dr.KADIYAM KAVYA)

To
The Chairman,
National Highways authority of India,
Government of India,
New Delhi.



# రహమత్ నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తా.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని రహమత్ నగర్ మైనారిటీ నాయకులు నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వారి వినతిని శ్రద్ధగా ఆలకించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, రహమత్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనారిటీ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పార్టీ నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తారని అయూబ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ మైనారిటీ నాయకులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## రంగసాయిపేట డెవలప్మెంట్ సొసైటీ కాలనీల గౌరవ అధ్యక్షులు శ్రీ రామాంజు జగదీశ్వర్ ఆధ్వర్యంలో.

# ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కర్నే రవీందర్ ను శాలువాతో సత్కారం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం రంగసాయిపేట డెవలప్మెంట్స్ సొసైటీ కాలనీల గౌరవ అధ్యక్షులు శ్రీ రామాంజు జగదీశ్వర్ స్వామి ఆధ్వర్యంలో, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కర్నె రవీందర్ ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ కాలనీ అధ్యక్షుడు సుభాష్ రావు, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నాగమల్లి శ్రీనివాస్ గుప్తా, శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షుడు నిమ్మల సదానందం యాదవ్, మంగళమ్మకుంట అధ్యక్షుడు తేలు రాకేష్, సత్యసాయి నగర్ కాలనీ అధ్యక్షుడు తరగల శ్రీధర్ రావు, గణేష్ నగర్ కాలనీ అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్, జయశంకర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుతో పాటు ఆయా కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కర్నె రవీందర్ కి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఓబీసీ వర్గాల సంక్షేమానికి మరింత అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షిస్తూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.



# గో సంరక్షణ ఉద్యమం - మంథని సతీష్ భవానీ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

గో సంరక్షణ, గో వధ నిర్మూలన కోసం ఢిల్లీలో జరగనున్న సదస్సులో పాల్గొనేందుకు మంచిర్యాల జిల్లా కామాఖ్య దేవాలయం నుండి తమ బృందం సభ్యులు వెళ్తున్నట్లు మంథని సతీష్ భవానీ తెలిపారు. మందమర్రి పట్టణంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సతీష్ భవానీ మాట్లాడుతూ గో సంరక్షణ కోసం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మంగళవారం తాము ఢిల్లీకి వెళ్తున్నట్లు తెలిపారు. 5, 6వ తేదీల్లో జరుగుతున్న ఈ సదస్సుకు దేశ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో గో సంరక్షకులు హాజరవుతున్నట్లు తెలిపారు. గో సంరక్షణ గో వధ నిర్మూలన కోసం కామాఖ్య దేవాలయం అధ్వర్యంలో ఇప్పటికే 90000 సంతకాలతో కూడిన పత్రాలను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, దేశ ప్రధానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు జిల్లా కలెక్టర్ సాక్షిగా పంపినట్లు తెలిపారు. గో సంరక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలని 27 జులై నుండి 27 అక్టోబర్ వరకు మూడు నెలల వ్యవధిలో 40కోట్ల సంతకాల స్వీకరణ కోసం మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో ఇప్పటికే దేశవ్యాప్తంగా 22కోట్ల సంతకాలతో కూడిన పత్రాలను పంపినట్లు మరో 18కోట్ల సంతకాలు స్వీకరణ జరుగుతుందని అన్నారు. గో సంరక్షణ కోసం గోమాత ప్రేమికులు, భారతీయులందరు కంకనబద్ధులై ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునించారు. ఈ సమావేశంలో గో సంరక్షణ సేన మంథని సతీష్ భవాని, రాజా శాక్తేయ, మనోజ్ శర్మ, సోమన్న, బోరిగం ముఖేష్, డోలే సురేష్, సబ్బని లక్ష్మీనారాయణ, డోలే హరికృష్ణ, కుమ్మరి ప్రతాప్, గంగాధరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు..




# అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్యాయత్నం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ అప్పుల బాధ తాళలేక ఓ యువకుడు తనపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన మంగళవారం కాజీపేట మండలం అమ్మవారిపేటలో చోటుచేసుకుంది.పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఉర్సు కరీంబాద్‌కు చెందిన మెరుగు పవన్, సాయినాథ్ వెంచర్ సమీపంలో తనపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న మడికొండ పెట్రోకార్ సిబ్బంది కొండపల్లి సంపత్, ధారా గోవర్ధన్ వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పి యువకుడిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# టిజిఎస్ ఆర్టీసీ విసి, ఎండి వై. నాగిరెడ్డి వరంగల్, హనుమకొండలో ఆకస్మిక తనిఖీలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

టిజిఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి వరంగల్, హనుమకొండ బస్టాండ్లు హనుమకొండ బస్సు డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా బస్టాండ్ ప్రాంగణాలను నిశితంగా పరిశీలించిన ఆయన, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు ప్రాంతాల పరిశుభ్రతపై అధికారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.?బస్టాండ్లలో వేచి ఉన్న ప్రయాణికులతో ఎండి నాగిరెడ్డి నేరుగా ముఖాముఖిగా మాట్లాడి బస్సుల సమయపాలన, రవాణా సౌకర్యాలు సిబ్బంది ప్రవర్తనపై స్వయంగా అభిప్రాయ సేకరణ చేపట్టారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు మరుగుదొడ్ల వసతులు నిరంతరం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.?అనంతరం హనుమకొండ బస్సు డిపోను సందర్శించి గ్యారేజ్ నిర్వహణ, బస్సుల కండిషన్ సిబ్బంది విధుల తీరును సమగ్రంగా తనిఖీ చేశారు. ఆర్టీసీపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే ధ్యేయంగా పనిచేయాలని, సేవలందించడంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఈడీ వీ. రాజశేఖర్, ఆర్టీసీ సీసీఈ కవిత, వరంగల్ ఆర్ఎం భవానీ ప్రసాద్, ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# హలో బిసి... ఛలో బెంగళూరు.

## వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు.

### వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో పాల్గొన్న డాక్టర్ పి గోపాల్, డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగుళూరులో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు బీసీ నాయకులు పాల్గొని ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. బీసీ కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచి బీసీలకు 50% చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బొనగాని రవీందర్, గాదె భద్రయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, బీసీ నాయకులు ఒడిసెల శ్రీనివాస్, గుంటుక రాజ్ కుమార్, కందికొండ సురేష్, అక్కపెల్లి కిషోర్ వినోద్ కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ట్స్ కళాశాలలో దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం.

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఇప్పటి వరకు డిగ్రీలో ప్రవేశం పొందని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో రిజిస్ట్రేషన్ 06-08-2026 నుండి 11-08-2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. వెబ్ ఆప్షన్లు 06-08-2026 నుండి 12-08-2026 వరకు నమోదు చేసుకోవచ్చున్నారు. సీట్ల కేటాయింపు (సీట్ అలాట్‌మెంట్) 14-08-2026న విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.సీట్లు కేటాయించబడిన విద్యార్థులు 14-08-2026 నుండి 18-08-2026 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం 17-08-2026 , 18-08-2026 తేదీలలో కళాశాలకు ప్రత్యక్షంగా హాజరై కాలేజ్ రిపోర్టింగ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దోస్త్ ద్వారా బి.ఏ. (తెలుగు మాధ్యమం, ఇంగ్లీష్ మాధ్యమం), బి.కాం కంప్యూటర్స్ (ఇంగ్లీష్ మాధ్యమం), బి.కాం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (ఇంగ్లీష్ మాధ్యమం), బి.ఎస్సీ ఫిజికల్ సైన్స్ (ఇంగ్లీష్ మాధ్యమం), బి.ఎస్సీ లైఫ్ సైన్స్ (ఇంగ్లీష్ మాధ్యమం), బి.ఎస్సీ హెల్త్ కేర్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు.డిగ్రీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను వినియోగించుకుని సకాలంలో రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్లు పూర్తి చేసి కళాశాలలో ప్రవేశాలు పొందాలని ఆమె కోరారు.

## పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి.

### సందర్శకులతో మర్యాదగా వ్యవహరించాలి.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.మంగళవారం కమిషనర్ జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఇన్‌వర్డ్ సెక్షన్, పెన్షన్ సెక్షన్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ తదితర విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా విభాగాల్లో రికార్డుల నిర్వహణ, ఫైళ్ల స్థితిగతులు, పెండింగ్ దరఖాస్తులు, కార్యాలయ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తు, ఫైల్‌ను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, అనవసరంగా పెండింగ్‌లో ఉంచవద్దని స్పష్టం చేశారు. ఫైళ్ల పరిష్కారంలో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యాలయానికి వచ్చే ప్రజలు, సందర్శకులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓర్పుగా విని అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రతి ఒక్కరికీ సంతృప్తికరమైన సేవలు అందించేలా అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.అంతేకాకుండా కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని, ప్రతి విభాగంలో శుభ్రమైన, సక్రమమైన పని వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, కార్యాలయ పనితీరులో నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా, పర్యవేక్షకుడు సంతోష్, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.



## స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదవ రోజు సందర్భంగా.

## నల్లబెల్లి స్వగృహంలో పెద్దికి బిఆర్ఎస్ నగర నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ ఉద్యమ నాయకులు దళిత బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రజల అభిమాన నాయకులు ఓరుగల్లు గడ్డపై ఉద్యమానికి ఊపిరిపోసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదోరోజు సందర్భంగా వరంగల్ నగరానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లబెల్లిలోని వారి స్వగృహంలో ఘానముగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సమయంలో అయనతోటి కలసి పనిచేసిన గత స్మృతులను నెమరువేసుకున్నారు,ప్రజాసేవలో పెద్ది సుదర్శన్ రెడ్డి అన్న చేసిన మంచి పనులను స్మరించుకుంటూ అయన చూపిన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ , 29వ డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదంత్, సీనియర్ నాయకులు రాచర్ల రాము,అడహాక్ కమిటీ సభ్యులు తాళ్లపల్లి రమేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు గట్టు చందు గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు పూజారి కుమారస్వామి, సీనియర్ పాత్రికేయులు కుర్ణ వెంకటేశ్వర్లు,నాయకులు మంద చంటి, మహమ్మద్ జావీద్, గొర్రె కుమార్, సంజీవ్,గొర్రె అరుణ్ పాల్గొన్నారు.



## వరంగల్ కమిషనరేట్ పరిధిలో “సురక్ష కా తిరంగా” సైబర్ క్రైమ్ అవగాహనా కార్యక్రమాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డీజీపీ తెలంగాణ సూచనల మేరకు, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ ఆదేశానుసారం, వరంగల్ పోలీస్ కమిషనర్ డీఎస్పీ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, వరంగల్ ఆధ్వర్యంలో, తేదీ: 05-08-2026 నుండి నాలుగు వారాలపాటు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో “సురక్ష కా తిరంగా” సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.ఈ కార్యక్రమాలలో భాగంగా క్రింది అంశాలపై విస్తృత అవగాహన కల్పించబడుతుంది:సైబర్ ప్రతిజ్ఞ ప్రజా అవగాహన సమావేశాలు పోస్టర్ల విడుదల డిజిటల్ క్రియేటివిటీ కార్యక్రమాలుఅవగాహన ర్యాలీలుమీడియా బ్రీఫింగ్‌సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారంకార్యక్రమాల వారాల వారీ ప్రణాళిక:మొదటి వారం: పాఠశాలలు, కళాశాలలు యువతకు.రెండవ వారం: ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారులు, బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు, వైద్యులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు.మూడవ వారం: పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు (చీ+ాం), మహిళా సంఘాలు మరియు వయోవృద్ధులకు. నాల్గవ వారం: భారీ ప్రజా సమూహాలు (బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు మాల్స్) లక్ష్యంగా ర్యాలీలు, బైక్ ర్యాలీలు, ఫ్లాష్ మాబ్స్ మరియు షార్ట్ ఫిల్మ్స్ ప్రదర్శనలు నిర్వహించబడతాయి .మొదటి రోజు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలు:సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధి: కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం.హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధి: ప్రభుత్వ జూనియర్ కళాశాల.మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధి: కాకతీయ మెడికల్ కళాశాల.కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధి: కాకతీయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల.మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి: శంభునిపేట చౌరస్తా.ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధి: సీకేఎం కళాశాల.ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధి: మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే స్కూల్ కళాశాల.జనగాం పోలీస్ స్టేషన్



పరిధి: జనగాం కలెక్టర్ కార్యాలయం.దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధి: దేవరుప్పుల చౌరస్తా.తరిగొప్పుల పోలీస్ స్టేషన్ పరిధి: జెడ్పీహెచ్ఎస్ (గ్రాను) పాఠశాల, తరిగొప్పుల.జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధి: సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న “సురక్ష కా తిరంగా” కార్యక్రమంలో భాగంగా, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ దశలవారీగా నాలుగు వారాలపాటు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడనున్నాయి. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ విజ్ఞప్తి చేస్తోంది.

## ప్లానిటోరియం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

### అక్టోబర్ 2 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ ఆవరణలో చేపడుతున్న ప్లానిటోరియం పునరుద్ధరణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.మంగళవారం కమిషనర్ ప్లానిటోరియం అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లానిటోరియం డోమ్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయినందున ఇకపై పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా, నిరంతర పర్యవేక్షణతో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్లానిటోరియంలోని ప్రధాన హాల్‌లో ఖగోళ శాస్త్రం, విజ్ఞానం, సైన్స్‌కు సంబంధించిన ఆధునిక ఎగ్జిబిట్లు, ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా ప్లానిటోరియాన్ని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని సూచించారు.అదేవిధంగా ప్లానిటోరియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, హరితీకరణ, లైటింగ్, ఇతర మౌలిక



సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కమిషనర్ పేర్కొన్నారు.అన్ని పనులను సమన్వయంతో పూర్తి చేసి, అక్టోబర్ 2 నాటికి ప్లానిటోరియాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాని కమిషనర్ టి. వెంకన్న స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రోజారాణి, రాజ్‌కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ హరికుమార్, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ.

### ప్రజలకు తగు సూచనలు చేసిన.

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్, ప్రజలను అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు.1. వాహనాన్ని ఎల్లప్పుడూ స్టీరింగ్ లాక్, హ్యాండిల్ లాక్ అవసరమైతే డిస్క్ లాక్ / చైన్ లాక్ వేసి పార్క్ చేయండి.2. రాత్రి వేళల్లో లేదా ఎక్కువ సమయం పాటు వాహనాన్ని సీసీ కెమెరాలు ఉన్న, వెలుతురు బాగా ఉండే ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయండి.3. వాహనంలో తాళం చెవి ఉంచి వెళ్లవద్దు. స్పేర్ కీని కూడా వాహనంలో దాచి పెట్టకండి.4. వాహనానికి ఉూా ట్రాకింగ్ పరికరం లేదా యాంటీ-థెఫ్ట్ అలారం అమర్చుకోవడం మంచిది.5. వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ), ఇన్సూరెన్స్, ఇంజిన్ నంబర్, ఛాసిస్ నంబర్ వంటి వివరాలను భద్రంగా ఉంచుకోవాలి.6. అనుమానాస్పదంగా వాహనాల చుట్టూ తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్-100 / 112 కు సమాచారం ఇవ్వండి.7. వాహనం చోరీకి గురైనట్లు తెలిసిన వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి.8. సెకండ్ హ్యాండ్ వాహనాలను కొనుగోలు చేసే ముందు వాహనం పత్రాలు, యాజమాన్య వివరాలు పోలీసు రికార్డులను తప్పనిసరిగా పరిశీలించండి.ప్రజలకు విజ్ఞప్తివాహన



భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా వాహన చోరికి కారణమవుతుంది. కాబట్టి పై సూచనలు తప్పనిసరిగా పాటించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించి, నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించండి.


## వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా.

## నిమర్జనం కార్యక్రమానికి సౌకర్యాలు కొరకు బల్దియా కమిషనర్ కు వినతి పత్రం అందించిన.

### 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వినాయక చవితి నవరాత్రుల ఉత్సవ సందర్భంగా వినాయక విగ్రహం లను నిమజ్జనం కొరకు స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన నిమజ్జనగుండం ప్లాట్ఫాము వద్ద భక్తుల సౌకర్యం కోసం అన్ని విధాల ఏర్పాట్లు గావించాలని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మంగళవారం రోజున మహానగర పాల సంస్థ కార్యాలయంలో కమిషనర్ తేజావత్ వెంకన్న కి వినతిపత్రం ఇచ్చినారు ఉర్సు చెరువు వద్ద గతంలో వినాయక నిమజ్జనం చేస్తున్నప్పుడు ప్రజలు తిలకించలేకపోయినారని నేడు నిర్మించిన నిమజ్జన ప్లాట్ఫారం వద్ద వేలాది మంది భక్తులు తిలకిస్తారని నూతనంగా తలపెట్టిన నిమజ్జనగుండంలో వేలాది విగ్రహాలు నిమజ్జనం చేస్తారని అటువంటి నిమజ్జన ఫ్లాట్ ఫామ్ వద్ద విద్యుత్ లైట్లను గుండం చుట్టూ బారికేడ్లను విగ్రహం లను గుండంలో నిమజ్జనం చేయడానికి క్రేన్ లను ఏర్పాటు చేయాలని కమిషనర్ తేజావత్ వెంకన్న కి మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి వినతి పత్రం ఇచ్చి తెలియపరిచినారు అలాగే డివిజన్లోని కుమ్మరి వాడ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి అర్ధాంతంగా నిలిచిపోయిన బాక్స్ డ్రైన్ పనులను ఉర్సు బైపాస్ రోడ్డు నుండి కుమ్మరి వాడకు వెళ్ళు దారి సిసి రోడ్ నిర్మాణం పనుల విషయంపై కమిషనర్ తేజావత్ వెంకన్న కి మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలియపరచగా ప్రజలు సహకరిస్తే తప్పనిసరిగా స్మశాన వాటిక అభివృద్ధి బాక్సు డ్రైన్ నిర్మాణం కోసం తాను చొరవ చూపుతానని కమిషనర్ అన్నారు.



## తాడువాయి పైలెట్ (ఆదర్శ) గ్రామంలో పారిశుధ్య లోపం -- అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:ఆగస్టు 04**

మునగాల: కోదాడ నియోజకవర్గంలోని మునగాల మండల పరిధిలోని తాడువాయి గ్రామం, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన పైలెట్ (ఆదర్శ) గ్రామం అయినప్పటికీ, గ్రామంలో తీవ్ర పారిశుధ్య సమస్యలు నెలకొని ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ గ్రామకార్యదర్శి కోలా ఆంజనేయులు ఆవేదన వ్యక్తంచేశారు.గతంలో కూడా ఇదే విధమైన పారిశుధ్య లోపాలు,అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలువురు గ్రామస్తులు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందాల్సి వచ్చిందని, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా కొందరు ప్రాణాలు కూడా కోల్పోయిన విషయాన్ని మరువరాదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు సిహెచ్. రాంబాబు, ఎ రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి రామునాయక్ వినతిపత్రం అందజేశారు. తాడువాయి గ్రామసర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలోని 2, 3, 4, 5 వార్డుల్లో ఉన్న పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే గ్రామ ప్రజలంతా ఏకమై గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి, ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారులపై నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.





## ప్రభుత్వ భూముల జోలికొస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు. కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ

**గణపవరం రోడ్డులో చెట్లను ధ్వంసం చేసిన ప్రభుత్వ భూమిని పరిశీలించిన. ఆర్డీవో**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 04**

మునగాల:ప్రభుత్వ భూములు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా అట్టి వారిపైచట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని గణపవరం రోడ్ లో ఆర్ అండ్ బి రహదారి వెంట మునగాల రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 490, 91లో 35 గుంటల విస్తీర్ణంలో ఉన్న లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు, ఇట్టి ప్రభుత్వభూమిలో మునగాల గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందినవారు అక్రమంగా ఆక్రమించుకొని ఇటీవల మునగాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల చేత నాటిన మొక్కలను ధ్వంసం చేసి, చెట్లు నాటడం కోసం కోసం ఏర్పాటుచేసిన గుంతలను పూడ్చివేసిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు,ఉపాధిహామీ కూలీలు నాటిన చెట్లను ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా పోలీస్ శాఖకు ఫిర్యాదు చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేసేటట్లు చర్యలు చేపట్టాలని స్థానిక తహసిల్దార్ సరిత కు,మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కు ఆయనఆదేశాలు జారీచేశారు.అదేవిధంగా సదరు ప్రభుత్వ భూమి నేటికీ రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమిగానే ఉన్నదని ఇట్టి భూమి ఎవరికి చెందినది కాదని, దీనిపై కోర్టు నుండి ఎలాంటి పెండింగ్ కేసులు లేవని కావున తక్షణమే విలువైనప్రభుత్వ భూమి చుట్టూ రక్షణ కంచ ఏర్పాటు చేసి అట్టి భూమిలో మరల తిరిగి చెట్లు నాటాలని



ఆయన రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలోతహసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ నరేష్, ఆర్ఐ రామారావు, మునగాల పంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జక్కిడి రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఆగస్టు 4):**

మనసురాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జక్కిడి రఘువీరారెడ్డి డివిజన్లోని విజయశ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై యజమానితో కలిసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం రఘువీరారెడ్డి జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు నియోజకవర్గంలోని పలు డివిజన్ల అధ్యక్షులు హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ ,బి.ఎన్.రెడ్డి నగర్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్ వేడుకలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.






## రెండు లక్షల యాభై వేల రూపాయల ప్రపోజల్ ఎల్ ఓ సి అందజేసిన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట మండలం లింగం పల్లి గ్రామానికి కి చెందిన కస్తూరి భాయ్ భర్త వీరేందర్ అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్సకు వైద్య సహాయం కోసం చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ సంప్రదించగా వారు రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల యాభై వేల రూపాయల ప్రపోజల్ ఎల్ఓసి ను మంజూరు చేశారు ఈ సంబంధిత ప్రపోజల్ ఎల్ ఓ సి ని మంగళ వారం వారి నివాసంలో వారికి అందచేశారు మంచి వైద్యం అంది, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..... వీరితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ..







VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad
Ph.No. 040-2345046
Fax No. 040-2345994

CHIEF MINISTER'S OFFICE

Lr. No.10345/CMRF-LOC/2026, Dated:31-07-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI GADDAM PRASAD KUMAR, Hon'ble HON'BLE SPEAKER, dt.:30-07-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of SINGITHAM KASTURI BAI, W/O M VEERANDER, H.NO- 11-20, VIKARABAD to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo L3 L4,L4 L5,L5 S1 TLIF .

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI GADDAM PRASAD KUMAR,
Hon'ble HON'BLE SPEAKER

Copy to:
SINGITHAM KASTURI BAI,
W/O M VEERANDER,
H.NO- 11-20, VIKARABAD

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

## బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరం. కోదాడ ఇన్చార్జి సిడిపిఓ కిరణ్మయి

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు 04**

మునగాల:ప్రతిబిడ్డ ఎదుగుదలకు తన తల్లిపాలే అత్యంత శ్రేయస్కరమని పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి మురుపాలు తాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యానికి ఎన్నో పోషకాలు లభించి ఎంతో మేలు జరుగుతుందని, కోదాడ ఇన్చార్జి సిడిపిఓ కిరణ్మయి అన్నారు, మంగళవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం2 నందు తల్లిపాలవారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు నిర్వహించిన సామూహికఅన్నప్రాసన వేడుకలకు ఆమె హాజరై మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మరియు బాలింతలకు విలువైన పౌష్టికాహారం బాలామృతం గుడ్లు, పాల ప్యాకెట్లు మరియు పాఠశాలకు వచ్చే చిన్నారులకు పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం అందిస్తూ వారి ఆరోగ్యానికి అన్ని రకాలుగా భద్రతను కల్పిస్తున్నామని కావున ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో ఆకుపాముల గ్రామసర్పంచ్ విలాసకవి వసుంధర, కేశగాని నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,మునగాల సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడి కేంద్రం టీచర్లు, ఆయాలు మరియు గర్భిణీ మహిళలు, బాలింత మహిళలు చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## యావపూర్ గ్రామంలో అక్షయపాత్ర భోజన పథకానికి శ్రీకారం

**భోజన పథకాన్ని ప్రారంభించిన ఎంపీడీవో. అనురాధ**

**సమస్యను పరిష్కరించి అక్షయపాత్ర భోజనానికి సహకరించిన ఎంఈఓ కు ధన్యవాదాలు**

**గ్రామ సర్పంచ్. శివ లీల లక్ష్మణ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబు పేట్ మండలం యావాపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం అక్షయపాత్ర భోజన కార్యక్రమాన్ని మండల ఎంపీడీవో అనురాధ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్. శివ నీల లక్ష్మణ్. పాఠశాల ఉపాధ్యాయురాలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనురాధ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం చదువులపై మరింత దృష్టి పెట్టె అవకాశం కలుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ శివ లీల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామంలో సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థులకు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు అక్షయపాత్ర ద్వారా భోజనం అందించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆరోగ్యం ఆదర్శ శాతం పెరగడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అక్షయపాత్ర ద్వారా భోజనం వడ్డించి వారి ఆనందాన్ని పంచుకున్నారు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఆనందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి. కిషన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, వార్డు మెంబర్ సంజీవ్, మాల కుమార్, అశోక్, సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐతో కాదు.. నిన్నటి మీతోనే పోటీ పడండి" హితమ్ పట్టభద్రులకు వి.వి. లక్ష్మీనారాయణ పిలుపు

**హైదరాబాద్ నీలగిరి వార్త**

ఆగస్టు 04, 2026: హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (హితమ్)లో 2026 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గౌడవెల్లిలోని తారా కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఇంజినీరింగ్ విద్యలో 25 ఏళ్ల విజయవంతమైన ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టభద్రుల విజయాలను ఘనంగా అభినందించి, వారికి డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్, మహారాష్ట్ర మాజీ అదనపు డీజీపీ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ, ఐపీఎస్ (రిటైర్డ్) ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో హితమ్ గవర్నింగ్ బాడీ ఛైర్మన్ ప్రొఫెసర్ సంజయ్ ధాండే, డైరెక్టర్ డా. జి.కె. విశ్వనాథ్, ప్రిన్సిపాల్ డా. అరవింద్, గవర్నింగ్ బాడీ సభ్యులు బ్రిగేడియర్ గణేశం, శ్రీమతి నిర్మల సాంబమూర్తి, శ్రీమతి కృపాలి, రిజిస్ట్రార్, డీన్లు, ప్రోగ్రామ్ హెడ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, పట్టభద్రులు పాల్గొన్నారు. సాంప్రదాయ దీపప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం డైరెక్టర్ డా. జి.కె. విశ్వనాథ్ మరియు గవర్నింగ్ బాడీ ఛైర్మన్ ప్రొఫెసర్ సంజయ్ ధాండే పట్టభద్రులను అభినందిస్తూ ప్రసంగించారు. విద్య పూర్తయినా అభ్యాసం ఎప్పటికీ ఆగకూడదని, నిజాయితీ, విలువలు, సామాజిక బాధ్యతతో కూడిన జీవితాన్ని గడపాలని వారు విద్యార్థులకు సూచించారు.ప్రధాన అతిథి వి.వి. లక్ష్మీనారాయణ తన ప్రసంగంలో విద్యార్థి జీవితం నుంచి ఉద్యోగ, వృత్తి జీవితంలోకి అడుగుపెట్టడం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని అన్నారు. భారతీయ సంస్కృతిలోని బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు ఆశ్రమాలను ప్రస్తావిస్తూ, ప్రతి దశలో బాధ్యతలు, విలువలు, జీవన విధానం మారుతాయని వివరించారు. గ్రాడ్యుయేషన్ అనేది చదువు పూర్తయ్యిందనే గుర్తు మాత్రమే కాదని, బాధ్యతాయుతమైన జీవితానికి తొలి అడుగని చెప్పారు.నేటి యువతలో చిన్న వయస్సులోనే మధుమేహం, అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ప్రతి ఒక్కరూ రోజూ 40 నుంచి 45 నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. శరీరాన్ని దృఢంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు శ్వాసాభ్యాసాలు, ధ్యానం ద్వారా మనసును కూడా బలంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు.అంతేకాకుండా, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, పుస్తకాలు చదివే అలవాటు పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహనీయుల జీవిత చరిత్రలు, ఆత్మకథలు చదవడం ద్వారా జీవితానికి మంచి దిశ లభిస్తుందని చెప్పారు. ప్రతి హితమ్ విద్యార్థి సమాజ సేవలో విశిష్ట సేవలందించిన శ్రీ ఆరుట్ల




రామచంద్రారెడ్డి, డా. ఆరుట్ల కమలాదేవి జీవితాల గురించి తప్పకుండా తెలుసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగంలో ఉందని పేర్కొన్న ఆయన, యువత ఏఐని భయపడకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "ఏఐతో పోటీ పడకండి... నిన్నటి మీతోనే పోటీ పడండి" అనే ఆయన సందేశం సభలోని ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. భవిష్యత్తులో విజయం సాధించాలంటే ఏఐతో పాటు మానవ మేధస్సు, భావోద్వేగ మేధస్సు, నైతిక మేధస్సు కూడా సమానంగా అవసరమని అన్నారు.కేవలం సాంకేతిక పరిజ్ఞానం ఉంటే సరిపోదని, మంచి వ్యక్తిత్వం, మానవత్వం, ధైర్యం ఉన్నప్పుడే జీవితంలో నిజమైన విజయం సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.తన ప్రసంగం ముగింపులో మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం తనకు చెప్పిన మూడు జీవిత సందేశాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులను కలిసే ప్రతి సందర్భంలో ఈ మూడు విషయాలను చెప్పాలని డా. కలాం తనను కోరారని తెలిపారు.మీ తల్లిదండ్రులు మీ గురించి గర్వపడేలా జీవించండి... ఒక రోజు ఇదే కళాశాలకు ముఖ్య అతిథిగా తిరిగి వచ్చే స్థాయికి ఎదగండి... మీ సంతకం ఒక రోజు ఆటోగ్రాఫ్‌గా మారే స్థాయికి చేరుకోండి అంటూ డా కలాం సందేశాన్ని ఆయన విద్యార్థులకు అందించారు. ఈ సందేశం సభలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా శాఖల వారీ టాపర్లు, కళాశాల టాపర్‌ను ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు సత్కరించి అభినందించారు. అనంతరం పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు.హితమ్ గ్రాడ్యుయేషన్ డే--2026 వేడుక పట్టాలు అందించే కార్యక్రమంగా మాత్రమే కాకుండా, యువతకు ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, విలువలు, సాంకేతికతను సద్వినియోగం చేసుకునే దృక్పథం, సమాజం పట్ల బాధ్యత వంటి అనేక జీవిత పాఠాలను అందించిన స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచింది.

# మియాపూర్ డివిజన్ పలు ప్రాంతాలలో సర్ కార్యక్రమాలను పరిశీలించిన సంగీత వీరేందర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సర్ ఓటర్ క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో సర్ జరుగుతున్న ఓటర్ ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ వార్డ్ కమిటీ మెంబెర్ సంగీత వీరేందర్ గౌడ్. మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ లోని విడియా కాలనీ, ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్, జేపీ నగర్ కమిటీ హాల్ లోని పలు కేంద్రాలలో పరిశీలన చేసి ఓటర్ నమోదు ప్రక్రియ ఎంతవరకు జరిగింది, ఇంకా ఎంత మంది నమోదుకు రానివారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 10వ తేదీ లోగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని తెలియజేశారు. సర్ కార్యక్రమ నిర్వాహాక కేంద్రం లో బి ల్ ఓ లు, బి ల్ ఏ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు



శ్రీదేవి, డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ ,మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,బ్రహ్మానందం నాగరాజు ,అజయ్ రెడ్డి, ఉయ్యూరు రామారావు మరియు కాలనీవాసులు మహేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .


## మియాపూర్ డివిజన్ పలు ప్రాంతాలలో సర్ కార్యక్రమాలను పరిశీలించిన సంగీత వీరేందర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సర్ ఓటర్ క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో సర్ జరుగుతున్న ఓటర్ ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ వార్డ్ కమిటీ మెంబెర్ సంగీత వీరేందర్ గౌడ్. మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ లోని విడియా కాలనీ, ప్రగతి ఎంక్లేవ్ కమిటీ హాల్, జేపీ నగర్ కమిటీ హాల్ లోని పలు కేంద్రాలలో పరిశీలన చేసి ఓటర్ నమోదు ప్రక్రియ ఎంతవరకు జరిగింది, ఇంకా ఎంత మంది నమోదుకు రానివారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 10వ తేదీ లోగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని తెలియజేశారు. సర్ కార్యక్రమ నిర్వాహాక కేంద్రం లో బి ల్ ఓ లు, బి ల్ ఏ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, డిసిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ ,మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,బ్రహ్మానందం నాగరాజు ,అజయ్ రెడ్డి, ఉయ్యూరు రామారావు మరియు కాలనీవాసులు మహేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .


# కాశీ రెడ్డి బాలరెడ్డి పదవీ విరమణ, సన్మాన సభలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మియాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కాశీరెడ్డి బాలరెడ్డి పదవీ విరమణ సన్మానసభలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదు సమాజానికి మార్గదర్శకత్వం అందించే నూతన ప్రయాణానికి నాంది" అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ కూడా పాల్గొన్నారు.మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నాలుగు దశాబ్దాలకుపైగా విద్యారంగానికి విశిష్ట సేవలందించి, వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఆదర్శ ఉపాధ్యాయులు కాశీరెడ్డి బాలరెడ్డి గారి పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభలో పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీ అంజి రెడ్డి , నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొని, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయుని ఉద్యోగానికి పదవీ విరమణ ఉండ వచ్చు కానీ ఆయన అందించిన జ్ఞానానికి, విలువలకు, మార్గదర్శకత్వానికి ఎప్పటికీ పదవీ విరమణ ఉండదు. గురువు వెలిగించిన జ్ఞానదీపం తరతరాలకు వెలుగునిస్తూ సమాజ నిర్మాణంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, క్రమశిక్షణను, మానవీయ విలువలను పెంపొందిస్తూ విద్యారంగానికి అమూల్యమైన సేవలు అందించిన కాశీరెడ్డి బాలరెడ్డి సేవలను కొనియాడిన ఆయన, పదవీ విరమణ అనంతర జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యుల మధ్య సుఖశాంతులతో




కొనసాగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, మన్నేపల్లి సాంబశివరావు, దోర్నాల రవి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నవ బృందావనంలో ఘనంగా శ్రీ జయతీర్థ మధ్యారాధన వేడుకలు.

**మంత్రాలయం, ఆగస్టు 3 నీలగిరి వార్త**

శ్రీ జయతీర్థ మధ్యారాధన సందర్భంగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు నవబృందావన క్షేత్రాన్ని సందర్శించి శ్రీ జయతీర్థ గురుసార్వభౌముల మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీ మఠంలోని భక్తులకు, శిష్యులకు స్వామీజీ తప్తముద్ర ధారణ, బ్రహ్మకార్చిత శ్రీ మూల రాములకు పూజలు చేశారు. అనంతరం శ్రీ జయతీర్థుల మూల బృందావనానికి స్వామీజీ మహా మంగళారతి ఇచ్చి అనుగ్రహ సందేశాన్నిచ్చి ఫల మంత్రాక్షతలతో భక్తులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, శిష్యులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.





# విద్యార్థుల భవిష్యత్తుతో చేలగాటమాడితే సహించేది లేదు

**బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎం ఉదయ్ గౌడ్**

**కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు. నూతల శ్రీనివాస్ రెడ్డి**

**ఆర్మూర్ ప్రతినిధి : నీలగిరి వార్త :(ఆగస్ట్4):**

బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏం ఉదయ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్మూర్ మున్సిపాలిటీలో లోని విజేత డిగ్రీ నరేంద్ర డిగ్రీ ఉమెన్స్ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించి, వీఱంంవస ఝశ్రీశ్రీ మరియు ాా= జశీసవ ూఝఅ ద్వారా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఉదయ్ గౌడ్ కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్లు విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఫీజులు చెల్లించలేక వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, కొంతమంది అప్పులు చేసి చదువులు కొనసాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బీజేవైఎం పోరాటం ఆగదని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" ఉద్యమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. కళాశాలల్లో ప్రత్యక్షంగా విద్యార్థులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని, వీఱంంవస ఝశ్రీశ్రీ మరియు ాా= జశీసవ ూఝఅ ద్వారా సంతకం చేసి విద్యార్థుల న్యాయమైన డిమాండ్కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్



ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్లు విడుదల చేయాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెంటనే చొరవ చూపి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకు కృషి చేయాలని, లేనిపక్షంలో ఒదూరు జిల్లాలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మతుల శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం జిల్లా నాయకుడు కలిగోట ప్రశాంత్ ఆర్మూర్ పట్టణ బీజేవైఎం ఉపాధ్యక్షులు నాయకులు యాదాద్రి వంశీ మనీష్ చరణ్ గౌడ్ కార్యదర్శులు శ్రీకాంత్ పవన్ ధనుంజయ్ శ్రీహరి తదితర నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు

**నీలగిరి వార్తా ప్రతినిది**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం ఐసీడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎం. నిహారిక అధ్యక్షతన ముమ్మిడివరం ప్రాజెక్ట్ కార్యాలయం లో మండల స్థాయి తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కె. నాగమణి హాజరై ఈ సందర్భంగా మండలంలోని గర్భవతులు, పాలిచ్చు తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు త్రాగించాలని, అది బిడ్డకు, మొదటి టీకాల పనిచేస్తుందని అని తెలియచేసారు తల్లులందరు మంచి పౌష్టికహారం తీసుకుని , రెగ్యులర్ గా డాక్టర్ చెక్ అప్స్ చేయించుకుని ఆరోగ్యవంతమైన బిడ్డను తయారు చెయ్యాలి అని, బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలని, తాల్లి పాలు అమృతం వంటివని తెలియచేసినారు, తదుపరి సీడీపీఓ ఎం.నీహారిక మాట్లాడుతూ, తల్లిపాల వలన లాభాలు, పోత పాలు వలన నష్టాలు తల్లులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఈఓఎస్ , మీనా, సూపర్ వైజర్లు, పల్లవి, తులసి, దేవి, వెంకటరమణ, మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# దోసపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ దత్తు.

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ ఆగష్టు 3**

:దోసపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని దోసపల్లి గ్రామ సర్పంచ్ "మనూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బిరాదర్ దత్తు అన్నారు సోమవారం దోసపల్లిలో శివాలయం ఆవరణలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు పూజలు నిర్వహించి సిసి రోడ్ పనులను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ దత్తు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు పార్టీలకతంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తోడ్పాటున అందించాలని పేర్కొన్నారు ఎంపీ సురేష్ కుమార్ సెట్ కార్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ రజనీకాంత్. పంచాయతీ కార్యదర్శి బాలు. లింగం పటేల్. బసన్న. నారాయణ. అశోక్. కుశప్ప. అశోక్ డీలర్. సత్యనారాయణ. ఈరన్న. గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు



# నూతన అంగన్వాడీ సిబ్బందికి నియామక పత్రాల అందజేత

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వురు : కొవ్వూరు నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన అంగన్వాడీ వర్కర్లు, సహాయకులకు సోమవారం కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన నియామక పత్రాలను లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాల సాధనలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు పూర్తి అంకితభావంతో సేవలు అందిస్తూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, జనసేన చాగల్లు మండల అధ్యక్షుడు ఉప్పులూరి చిరంజీవి, బీజేపీ నాయకులు బోడపాటి ముత్యాలరావు, తాళ్లపూడి మండలం బీజేపీ అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, సీడీపీఓ కె. నాగలక్ష్మి, అంగన్వాడీ సూపర్వైజర్లు, సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



